నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 2, డిసెంబర్ 2023 | 8 పేజీలు



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



8లో...

## భవితవ్యం ఈవిఎంలలో నిక్షిప్తం

# జోరుగా బెట్టింగ్‌లు



కౌంటింగ్‌కు ఏర్పాట్లు

స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టత

జోరుగా బెట్టింగ్‌లు

అభ్యర్థుల గెలుపు, ఓటములపై ఎవరి లెక్కలు వారివే!

**ప్రభాతవార్త, సూర్యాపేట:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో వివిధ పార్టీల అభ్యర్థుల భవితవ్యం ఈవిఎంలలో నిక్షిప్తమైంది. 20 రోజుల పాటు హోరాహోరీగా ప్రచారం చేసిన అభ్యర్థులు పోలింగ్ పూర్తవడంతో ఓట్ల లెక్కింపుపై దృష్టిసారించారు. ఈ నెల 3న ఆయా జిల్లా కేంద్రాల్లో కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఈ మేరకు ఎన్నికల అధికారులు కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్నారు.



## ఏపి పోలీసులు, ఇరిగేషన్ అధికారులపై

# కేసు నమోదు



నాగార్జునసాగర్, ప్రభాతవార్త: నాగార్జునసాగర్ డ్యామ్ వివాదంపై ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోలీస్, ఇరిగేషన్ అధికారులపై కేసులు నమోదయ్యాయి. తెలంగాణ చెందిన అధికారుల ఫిర్యాదు మేరకు ఈ కేఉలు నమోదు చేశారు.



8లో...

## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

## నకిరేకల్‌లో బలమైన శక్తిగా కాంగ్రెస్‌పార్టీ



8లో...

**నకిరేకల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ బలమైన శక్తిగా ఎదిగేలా ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం నకిరేకల్‌లోని వీరేశం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియెజకవర్గం 86.67% శాతం పోలింగ్ పాల్గొన్న ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఓటువేసిన ఓటర్లకు, కొత్తగా ఓటు వినియోగించిన

# ఘాటెక్కిన ఉల్లి

## తగ్గిన దిగుబడితో పెరిగిన ధర



**నడిగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

ఒకవైపు నిత్యావసర వస్తువులు, మరో వైపు కూరగాయల ధరలు నింగినంటడంతో ప్రజలపై భారం పడింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో లేవు. వారి జీవనం భారమైంది. పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉల్లిగడ్డల ధరలు కూడా నింగినంటడంతో ఇబ్బందులు తప్పడం లేదు. సామాన్యులకు మరింత ఇబ్బందిగా మారింది. ఈ ఏడాది ఆశించిన వర్షాలు కురవకపోవడంతో ఉల్లి సాగు ఆశించిన ఎకరాల్లో చేయలేదు.

5లో...

# జోరుగా బెట్టింగ్‌లు

**(మొదటి పేజీ తరువాయి..)**

నేటి సాయంత్రానికి ఏర్పాట్లు అన్నీ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో భారీగా పోలింగ్ నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో 85.71 శాతం, సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవరా ్గల్లో 85.99 శాతం, యాదాద్రి భువనగిరి జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో 90.05 శాతం పోలింగ్ నమోదైంది. గురువారం రాత్రి వరకు పలు కేంద్రాల్లో పోలింగ్ కొనసాగడంతో పోలింగ్ శాతం నిర్ణయించడంలో జాప్యం జరిగింది. అక్కడక్కడా చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. భువనగిరి నియోజకవర్గంలో 89.90 శాతం, సూర్యాపేట నియోజకవర్గంలో 84.21 శాతం, కోదాడ నియోజకవర్గంలో 85.55 శాతం, ఆలేరు నియోజకవర్గంలో 90.16 శాతం, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 86.44 శాతం, తుంగతుర్తి నియోజకవర్గంలో 87.64 శాతం, దేవరకొండ నియోజకవర్గంలో 84.49 శాతం, నకిరేకల్ నియోజకవర్గంలో 86.67 శాతం, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 85.79 శాతం, మునుగోడు నియోజకవర్గంలో 91.89 శాతం, మిర్యాలగూడ నియోజకవర్గంలో 83.49 శాతం, నల్లగొండ నియోజకవర్గంలో 81.60 శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి అధిక శాతం పోలింగ్ నమోదు చేయించడంలో ఆయా పార్టీల అభ్యర్థులు, పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించారు. అధికారులు కూడా మొదటి నుండి పోలింగ్ శాతం పెంపుకు చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అభ్యర్థుల గెలుపు, ఓటములపై బెట్టింగ్‌ల జోరు కొనసాగుతుంది. తమ పార్టీ అభ్యర్థి గెలుస్తాడంటే తమ పార్టీ అభ్యర్థి గెలుస్తారని పందేలు కాస్తున్నారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో అభ్యర్థుల గెలుపు, ఓటములపై చర్చ కొనసాగుతుంది. నలుగురు గుమిగూడిన దగ్గర ఇదే చర్చ జరుగుతుంది. ఎవరి లెక్కలు వారే వేసుకుంటున్నారు. లెక్కలు వేస్తూ గెలుపు ఓటములను నిర్ధారిస్తున్నారు. అభ్యర్థుల భవితవ్యం మాత్రం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. ఓటింగ్ సరళిని పరిశీలించిన అభ్యర్థుల్లో టెన్షన్ నెలకొంది. ఓటర్ దేవుళ్లు ఎటు వేశారో ఎవరూ ఊహించని పరిస్థితి నెలకొంది. గెలుపు ఓటములపై లెక్కలు వేస్తూ కాలం గడుపుతున్నారు. ఈ నెల 3 మధ్యాహ్నానికి అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఇదిలా ఉండగా అధికారులు ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ పార్టీలకు చెందిన 276 మంది అభ్యర్థుల భవితవ్యం ఈ నెల 3న తేలనుంది. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఐదంచెల పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. నిఘా నీడలో స్ట్రాంగ్ రూమ్‌లు ఉన్నాయి. నల్లగొండ, నకిరేకల్, మునుగోడు, దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాల కౌంటింగ్ నల్లగొండలో నిర్వహించనున్నారు. సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గాల కౌంటింగ్ సూర్యాపేటలోని వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించనున్నారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాల కౌంటింగ్ భువనగిరిలోని ఆరోరా ఇంజినీరింగ్ కాలేజీలో నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

# రేపే కౌంటింగ్




**ఖమ్మం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :**

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రేపు వెల్లడి కానున్నాయి. ప్రతిష్టమైన పోలీస్ బందోబస్తు నడుమ ఓటింగ్ యంత్రాలను కౌంటింగ్ కేంద్రంలో భద్రపరిచారు. గురువారం ఎన్నికలు జరగగా వీటికి సంబంధించిన పోలింగ్ రాత్రి పొద్దు పోయే వరకు కొన్ని సెంటర్లలో కొనసాగింది. ఖచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడంలో తీవ్ర జాప్యం కావడం, అర్ధరాత్రి వరకు కచ్చితంగా సమాచారం లేకపోవడం వల్ల శుక్రవారం పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించగా, జిల్లాలోని ఐదు నియోజకవర్గాల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 12,16,796 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంది. కాగా వీరిలో మొత్తం ఓటు హక్కు వినియోగించుకున్న వారు 10,200,87 ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 83.83 శాతంగా ఓటింగ్ నమోదయింది. నియోజకవర్గ పరిధిలోని స్ట్రాంగ్ రూములు నుంచి యంత్రాలను పటిష్టమైన పోలీసు బందోబస్తు నడుమ, ఏజెంట్లు, అభ్యర్థులు, జిల్లా అధికారులు సమక్షంలో ఈవీఎంలను ఖమ్మం రూరల్ మండల పొన్నెకల్లు సమీపంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రానికి యంత్రాలను తరలించారు. పటిష్టమైన పోలీస్ భద్రత వలయంలో, సీసీ కెమెరాలు పర్యవేక్షణలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనల మేరకు మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. రేపు ఉదయం తొలత బ్యాలెట్ పత్రాలను లెక్కిస్తారు. గంట వ్యవధి అనంతరం ఓటింగ్ మిషన్ లో నిక్షిప్తమై ఉన్న ఓట్లను లెక్కించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను జిల్లా ఉన్నత అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పర్యవేక్షణలో జిల్లాలోని ఐదు శసనసభ నియోజకవర్గాల పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ గురువారం ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రత నడుమ, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, పారదర్శకంగా ఎలాక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేయనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి, ఇవిఎంల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయా నియోజకవర్గాల నుండి ఓట్ల లెక్కింపు ఈవీఎంలు తరలించగా, జాగ్రత్తగా వాటిని సరిచూసుకుని స్ట్రాంగ్ రూంలలోకి ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా క్రమపద్ధతిలో అమర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం అభ్యర్థుల ఏజెంట్లు, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేసినట్లు ఆయన అన్నారు. ఎలాంటి గందరగోళం, లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామన్నారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగా రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీసీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుండి సోమవారం ఉదయం 6.00 గంటల వరకు 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులెవరూ వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. జిల్లా ఎన్నికల అధికారి,సీపీలు అన్ని ఏర్పాట్లను క్షుణంగా పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒక్కో నియోజకవర్గానికి సంబంధించి 14 లెక్కింపు టేబుళ్లు ఏర్పాటు చేయనున్నట్లు, ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్‌లు టీమ్ గా ఉంటారని, అదనంగా 20 శాతం సిబ్బందిని స్టాండ్ బైగా సిద్ధంగా ఉంచుతామని అన్నారు. ఒక్కో నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ఒక టీమ్ తో పాటు, ఏఆర్‌ఓలు, సర్వీస్ ఓట్ల లెక్కింపుకు ఒక టీమ్ తో పాటు ఒక ఏఆర్‌ఓ, రిటర్నింగ్ అధికారి వద్ద ఒక టీమ్ ఉంటుందని ఆయన తెలిపారు. కౌంటింగ్ ఉదయం 8.00 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో ఏర్పాటు చేసిన బారికేడ్లను పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, రిటర్నింగ్ అధికారులు, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు డిసిపి ప్రసాదరావు, జిల్లా సంక్షేమ అధికారిణి సుమ, ఆర్ అండ్ బి ఇఇ శ్యామప్రసాద్, ఎసిపిలు, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.




## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన అవసరం

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**



ఎయిడ్స్ రహిత సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని, యుక్త వయస్సు వారు సరైన అవగాహన లేకపోవడం వల్ల ఈ మహమ్మారి బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎయిడ్స్ సోకిన వారిని చులకనగా చూడవద్దని, వారిపట్ల వివక్ష చూపరాదని అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు మోహన్ కృష్ణారెడ్డి హెచ్ఐవీ ఎయిడ్స్ వ్యాధి గురించి విద్యార్థులకు వివరించారు. యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల ఏమైనా అనుమానం ఉంటే తక్షణమే పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. యువత చెడు మార్గాలను ఎంచుకొని ఎయిడ్స్ బారిన పడుతున్నారని, ఎయిడ్స్ ఉన్న వారితో సహజీవనం, కలిసి ఉండటం, కలిసి భుజించడం వల్ల వ్యాధి రాదని, రక్త మార్పిడి, లైంగిక సంబంధాల వల్ల వ్యాధి సోకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, రామారావు, పురుషోత్తంరావు, నిరంజన్‌రావు, న్యాయవాదులు లక్కినేని సత్యనారాయణ, మెండు రాజమల్లు, శ్రీనివారావు, కళాశాల ప్రిన్సిపాల్ జే.రమేష్, జ్యోతి విశ్వకర్మ, నాగస్రవంతి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా జడ్జి

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 1 - ప్రభాతవార్త:**





జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, జడ్జి భానుమతి శుక్రవారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీ పాల్వంచ బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వసతి గృహం కిచెన్ రూం, స్టోర్ రూంలను పరిశీలించారు. పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశాలరు. సౌచాలయాలు, వసతి గృహం ఆవరణ శుభ్రంగా లేకపోవడంతో న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు.

# ఈవిఎంలల్లో నేతల భవితవ్యం

ఫలితాల విశ్లేషణలో అభ్యర్థులు

పెరిగిన పోలింగ్.. సైలెంట్ ఓటెటు?

*బీబీనగర్, డిసెంబర్, 1 ప్రభాతవార్త*

అభ్యర్థుల భవితవ్యం ఈవిఎంలల్లో నిక్షిప్తమైంది. నెలన్నరగా సాగుతున్న ఎన్నికల పర్వంలో బరిలో నిలిచిన అభ్యర్థులు పోటా పోటీగా ప్రచారం నిర్వహించారు. నామినేషన్ల ప్రక్రియ, ఉప సంహరణ, ప్రచారం, బహిరంగ సభలతో నియోజకవర్గం దద్దరిల్లింది. తుదకు గురువారం పోలింగ్ ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు ఇక ఫలితాలపై విశ్లేషిస్తున్నారు. ఉదయం నుంచి పొద్దుపోయే దాకా, తమ బూత్ ఏజెంట్లు, ఇంచార్జిలతో లెక్కలు వేయించుకుంటున్నారు. ఎవ్వరి దీమా వారే ప్రదర్శిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాల్లో ప్రధానంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్యనే గట్టి పోటీ జరిగినట్లు అంచనా వేస్తున్నారు. పెరిగిన పోలింగ్‌తో పాటు సైలెంట్‌గా ఓటింగ్, ప్రభుత్వ వ్యతిరేకోట్లు చీలి అధికార పార్టీకి మేలు చేశాయా? అనే కోణంలోనూ విశ్లేషణలున్నాయి.

**ఎగ్జిట్ పోల్‌తో ఆగమాగం..**

రాష్ట్రంలో పలు సర్వే, మీడియా సంస్థలు కాంగ్రెస్‌కు మెజార్టీ సీట్లు వస్తాయని సర్వే ఫలితాలు వెల్లడిస్తుండటంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అధిక సీట్లు హస్తం పార్టీ కైవసం చేసుకుంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. దీంతో ఇతర పార్టీల అభ్యర్థుల్లో గుబులు మొదలైంది. ఒక చోట బిఆర్ఎస్ అధిక్యంలో ఉన్నట్లు ప్రచటిస్తుండగా, జనాల్లో ఆసక్తి నెలకొంది. భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు పోటీ పడ్డాయి. బిఆర్ఎస్ అభ్యర్థి వరుసగా రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాదించారు. కాంగ్రెస్ అభ్యర్థి వరుసగా రెండు పర్యాయాలు పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికల్లో గట్టి పోటీని ఇవ్వడం జరిగిందని ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థి ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి మధ్య పోటీ గెలుపు ఓటమిలపై విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. ఆదివారం ఫలితాలు వెల్లడయ్యే అవకాశం.

# క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తా

...వెంకట్

*త్రిపురారం,1డిసెంబర్,ప్రభాతవార్త:*

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తానని సామాజిక కార్యకర్త మేకల వెంకట్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని దుగ్గేపల్లి ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 3న జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4,5,6 తేదీల్లో నిజామాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసే మహిళా కబడ్డీ క్రీడాకారులకు డ్రెస్సులు,భోజనాలతో పాటు ప్రయాణ ఖర్చులను అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపిక కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రామినేని భూలోకరావు జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇతర వివరాల కొరకు ఆర్గనైజర్ పరిక సైదులు, ఎర్రమల కోటేష్‌లను 9440363324ను సంప్రదించాలని అన్నారు.

# సాగర్ డ్యామ్‌పై ఏపి హైడ్రామా..
# రాజకీయ ప్రయోజనాల కోసమే నది జలాల వివాదం

-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

*మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*




అంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్దంగా, భారీగా పోలీసుల అండతో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద హైడ్రామా సృష్టించి నీటిని అక్రమంగా తరలించకపోవడం ప్రాంతీయ వివాదాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందేందుకే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ ప్రయోజనాలు కోసమే కృష్ణజలాలు వివాదం సృష్టిస్తున్నారని, కృష్ణానదికి నీటి విడుదల కోసం కృష్ణా రివర్‌బోర్డు ఏర్పాటు చేసిన పాలకులు దాని నిర్ణయాలు ఎందుకు పాటించడం లేదన్నారు. అర్ధరాత్రి పోలీస్ బలగాలతో యుద్దవాతావరణం కల్పించి నీరుమళ్లించడం కుట్ర పూరితమన్నారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కుట్రలను ప్రజలు గుర్తించాలని, రివర్‌బోర్డు నిబంధనలు పాటించాలని పిలుపునిచ్చారు. జిఓ నెం: 69ని అనుసరించి ఏ రాష్ట్రానికి ఎంత వాటా దక్కాలని స్పష్టంగా ఉందని, కానీ నిబంధనలు తుంగలో తొక్కి పోలీసుల అండతో అక్రమంగా నీటిని తరలించకపోవడం అక్రమమన్నారు. 510 అడుగుల స్టోరేజీ ఉన్న సాగర్ డ్యామ్ నుండి నీటిని తరలించకపోతే ప్రాజెక్ట్ డేడ్‌స్టోరేజీకి చేరుకునే పరిస్థితి వస్తుందన్నారు. ప్రజల మధ్య వివాదాలు రెచ్చగొట్టే ఈ చర్యను ఖండిస్తున్నామని, పూర్తి వివారణ జరిపి నిజానిజాలను బయటపెట్టాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, పతాని శ్రీను, రాంమూర్తి, జగదీష్‌చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, గాదె పద్మ, రెమిడాల పరుశురాములు, వినోద్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

*చౌటుప్పల్, డిసెంబర్, 1 ప్రభాతవార్త*




అన్ని దానాల్లో కెల్ల రక్తదానం గొప్పదని దివీస్ లాబోరేటరీస్ ఆధరైజ్ అధికారి వివిఎల్.నర్సింహరావు, దివీస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.రామకృష్ణ, జి.హేమంత్, పెండ్యాల శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, వై.తారక సత్యప్రసాద్, బాల కిషోర్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ కో-ఆర్డినేటర్ ఎం.సావిత్రిలు అన్నారు. లింగోజిగూడెంలో దివీస్ ల్యాబ్ ఆధ్వర్యంలో సత్య చంద్ర దివి వర్ధంతిని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిలోఫర్ ఆస్పత్రి హైదరాబాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆరోహి బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించగా పరిశ్రమ ఉద్యోగులు 550 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ డా॥నరేంద్ర, ఎన్‌సివి.రాములు, దివీస్ అధికారులు కె.శివప్రసాద్, బికెకె.చౌదరితో పాటు పరిశ్రమ ఉద్యోగులు తదితరులున్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గంలో 83.49 శాతం పోలింగ్

*మిర్యాలగూడ, డిసెంబర్ 1 ప్రభాతవార్త*

సాధారణ ఎన్నికల్లో భాగంగా గురువారం నిర్వహించిన పోలింగ్‌లో మిర్యాలగూడ నియోజకవర్గంలో 83.49శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.చెన్నయ్య తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 2లక్షల 31,391 మంది ఓటర్లకు గాను ఒక లక్షా 93వేల 185మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించిన పోలింగ్‌లో ఒకలక్షా 13వేల911 మంది పురుషులకు గాను 95వేల 702 మంది, ఒక లక్షా 17వేల 455మంది స్త్రీలకు గాను 97వేల466మంది, 22మంది ట్రాన్‌జెండర్లకు గాను 17మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. మండలాల వారీగా మిర్యాలగూడ పట్టణ, మండలంలో 1,47,626 ఓటర్లకు గాను 1,14,467(80.23శాతం), మాడ్గుల పల్లి-14,869 గాను 13,543మంది(91.08శాతం), వేములపల్లి-20,215మందికి గాను 18,328(90.67శాతం), దామరచర్ల-39,439 మందికి గాను 34,306మంది(86.98శాతం), అడవిదేవులపల్లి-14,192 మందికి గాను 12,541(88.37శాతం) మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ సమయం ముగిసే వరకు క్యూలో ఉన్న వారందరికి ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మిర్యాలగూడ డిఎస్‌పి పి.వెంకటగిరి అధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తును నిర్వహించారు. నియోజకవర్గాన్ని 30రూట్లుగా విభజించి మొబైల్‌ఫోర్స్‌తో పాటు 144సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల్లో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధబలగాలు పాల్గొన్నాయి.

# కామ్రేడ్ అయిల వీరస్వామి అమరత్వం చిరస్మరణీయం

**ఆలేరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా సారాజిపేట గ్రామంలో సీపీఐ ఎమ్మెల్యే డెమోక్రసీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో ఐల యాకయ్య అధ్యక్షతన జరిగిన అయిల వీరస్వామి 25 వర్ధంతి సందర్భంగా విప్లవోద్యమ నాయకుడు కామ్రేడ్ అయిల వీరస్వామి అమరత్వం చిరస్మరణీయం అని సీపీఐ న్యూ డెమోక్రసీ యాదాద్రి జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు. కామ్రేడ్ అయిల వీరస్వామి 25వ వర్ధంతి సభ సందర్భంగా యాదాద్రి జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి మాట్లాడుతూ రివిజన్ నిజానికి వ్యతిరేకంగా దున్నేవానికి భూమి దక్కాలని ప్రతిఘటన పోరాటాలే శరణ్యమని కామ్రేడ్ అయిల వీరస్వామి పీడిత తాడిత ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని కొనియాడారు. భూమి బుక్తి పీడిత ప్రజల విముక్తి కోసం ఉద్యమించాడని కొనియాడారు. నేడు టీఆర్ఎస్ కాంగ్రెస్ అధికారం కోసం అడ్డదారులు తొక్కడానికి ప్రయత్నిస్తుందని అధికారమే పరమావధిగా నేడు ప్రజలను మభ్యపెట్టడానికి పునుకుంటున్నాయని విమర్శించారు. కావున పాలకవర్గ పార్టీలు ప్రజలను దోచుకోవడానికి ముందుకు వస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కల్లెపు అడవయ్య, టంగుటూరు గ్రామ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, అయిల యకయ్య, పీవైఎల్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి మర్ధోదు సిద్దేశ్వర్, ఏలగందుల సిద్దులు, వడ్డేపల్లి బాలరాజ్, గిరి, రామచందర్, పెండ్యాల శ్రీను, బత్తుల రాజిరెడ్డి, గాజుల వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజగోపాల్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక పూజలు

*సంస్థాన్‌నారాయణపురం డిసెంబర్, 1 ప్రభాతవార్త*



మునుగోడు నియజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ఆ పార్టీ సీనియర్ నాయకులు మాదగోని జంగయ్యగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు రాచకొండలోని ప్రాచీన శివాయలంలో, గాలిబ్ దర్గాలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సపావట్ గోవర్ధన్ నాయక్, రమేష్, రాజు కుమార్, రాము, యాదయ్య, రాజు, సాతిరి ఎల్లేశం, నర్సింహా, క్రాంతి, ప్రవీణ్, మహేష్, జాఫర్, రాఘవ, రఫిక్, శేషుపాల్‌రెడ్డి, బురన్ తదితరులున్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి కోత మిషన్ దగ్ధం

*పెన్‌పహాడ్, డిసెంబర్ 1, ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి కోత మిషన్ దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ పేర్ల లింగయ్య పంట పొలం కోస్తుండగా విద్యుత్ తీగలు తగిలి కోత మిషన్ కాలిపోవడం జరిగింది. ఈ ప్రమాదాన్ని గమనించిన గ్రామసర్పంచ్ షేక్ షరీపుద్దీన్ ఫైర్ స్టేషన్ పోన్ ద్వారా సమాచారం అందించగా హుటా హుటిన రెండు ఫైర్ ఇంజన్లు సంఘటన స్థలానికి వచ్చి మంటలు అర్పడం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ప్రాణాపాయం జరగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆరోరా ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాట్లు

### డిసిపితో కలిసి కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హనుమంతు జెండగే

### ఈనెల 3న కౌంటింగ్, తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

**భువనగిరి ప్రభాతవార్త:**

జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఓట్ల లెక్కింపు ఈనెల 3న జరిగి అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జిల్లా కేంద్రమైన భువనగిరి పట్టణంఓలని ఆరోరా ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్నది. అందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టర్ హనుమంతు జెండగే, డిసిపి రాజేష్ చంద్రతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఆలేరు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,33,266 పురుషుల ఓటర్లు 1,16,708, మహిళా ఓటర్లు 1,16,539 ఓట్లు వేసిన మొత్తం ఓటర్లు 2,11,744 పురుషులు 10,7278, మహిళలు 10,4447, 99.77 శాతం ఓట్లు పోలయ్యాయి. భువనగిరి నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,16,941, పురుషుల ఓట్లు 10,7618, మహిళల ఓట్లు 10,9322 ఓట్లు వేసిన మొత్తం ఓటర్లు 1,95,060, పురుషుల ఓట్లు 97,572, మహిళల ఓట్లు 97,488, 89.91 శాతం ఓట్లు పోలయ్యాయి. ఈ రెండు నియోజకవర్గాలలో 4,06,804 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలలో పోటీ చేసిన అభ్యర్థుల భవిష్యత్తు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. వారి భవితవ్యం ఈనెల 3న ఆదివారం జరిగే కౌంటింగ్‌లో తేలనున్నది.





## సెక్టోరియల్ అధికారి కారు అద్దాలు ధ్వంసం

**తుంగతుర్తి, డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

సెక్టోరియల్ అధికారి అదనపు ఈవిఎంలను తన కారులో వేసుకుని ఎస్కార్ట్ లేకుండానే నాగారం మండలంలోని నర్సింహులగూడెం చేరుకున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు కారులో ఉన్న ఖాళీ ఈవిఎంలను గమనించి ఎక్కడివి అని ప్రశ్నించారు. ఈ క్రమంలో సెక్టోరియల్ అధికారి అదనపు ఖాళీ ఈవిఎంలు అని చెప్పే ప్రయత్నం చేస్తుండగానే ఎస్కార్ట్ లేకుండా ఈవిఎం బాక్స్‌లు తరలించవద్దు అని అందోళనకు దిగారు. ఖాళీ ఈవిఎంలు పోలింగ్ అయిన ఈవిఎంల స్థానంలో మార్చేందుకు ప్రయతిస్తున్నారని అందోళనకు దిగారు. దీంతో సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సెక్టోరియల్ అధికారి వెంట అదనపు ఈవిఎంలు గ్రామస్తులకు వివరించే ప్రయత్నం చేసిన అందోళన విరమించక పోవడం ఈవిఎంలు తారుమారు చేసే కుట్ర చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడ నుండి ఎస్కార్ట్ వాహనం ఇచ్చి ఈవిఎంలు తరలించారు. గ్రామస్తులు అనుమానంతో ఈవిఎంలు తరలిస్తున్న వాహనాన్ని భద్రపరిచే స్థలం తుంగతర్తి గోదాం వరకు వెంబడించి అధిక సంఖ్యలో గుమిగూడి ఈవిఎంలు తరలిస్తున్నా సెక్టోరియల్ అధికారి కారును అడ్డగించారు. అనంతరం కారు అద్దాలు ధ్వంసం చేశారు. తమ ముందు ఖాళీ ఈవిఎంలు ఓపెన్ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితిగా మారడంతో పోలీసులు వారిని అదుపు చేసి గోదాముకు తరలించారు. ఇట్టి విషయంపై ఆర్వో వెంకట్‌రెడ్డి, డిఎస్పీ రవిలను కోరారు. దీంతో ఖాళీ ఈవిఎంలు కాంగ్రెస్ నాయకులకు ఏజెంట్లకు ఓపెన్ చేసి చూపించారు. కారును ద్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లుగా చెప్పారు.

## మండలంలో 88.66 శాతం పోలింగ్

**నడిగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా మండలంలో జరిగిన పోలింగ్‌లో 88.66 శాతం నమోదైంది. మండలంలోని 29 పోలింగ్ కేంద్రాల్లో 23,989 మంది ఓటర్లకు గాను 21,268 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 88.66 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సౌకర్యాలు కల్పించారు. మండలంలోని వల్లాపురంలో పోలింగ్ పూర్తి అయ్యే సరికి రాత్రి 9 గంటలై ంది. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు మద్యాహ్నం తరువాత రావడంతో ఓట్లు వేయడంలో ఆలస్యమైంది. సకాలంలో కేంద్రానికి చేరుకున్న ఓటర్లను లోపల ఉంచి సమయం ముగిసిన తరువాత ఎవరినీ రానివ్వకుండా ఉన్న వారితో ఓట్లు వేయించారు. మండల ంలోని 15 గ్రామాల్లో ఆశించిన స్థాయిలో పోలింగ్ జరిగింది. ప్రతి గ్రామంలో 80 శాతానికి పైచిలుకు ఓట్లు పోలయ్యాయి. తహసీల్దార్ హేమామాలిని, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, ఎన్నికల అధికారులు పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకున్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**నడిగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

మెజార్టీ సీట్లను గెల్చుకుని రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి అన్నారు. ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలిస్తే కాంగ్రెస్ ఎక్కువ స్థానాలను గెల్చుకుంటుందని స్పష్టత వచ్చిందన్నారు. బిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయి కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు నిర్ణయించుకున్నా రన్నారు. కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతుందన్నారు. కాంగ్రెస్‌పై ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసేది లేదన్నారు.

## ప్రారంభించిన వేముల వీరేశం

**నకిరేకల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

శ్రీ శ్రీ హరి పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శుక్రవారం నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వేముల వీరేశం గురుస్వాములు అయ్యప్ప భక్తులు మాల ధారణ గావించిన స్వాములు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏటా నిర్వహించేలా నిత్య అన్నదానం సన్నిధానాన్ని ప్రారంభించారు. ఆలయంలో డిసెంబర్ 1 నుండి జనవరి 12 వరకు నిత్యాన్నదానం నిర్వహించడం జరుగుతుందని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని వేముల వీరేశం అన్నారు. ఈరోజు అన్నదానం చేసిన వారు కోలా యతిరాజు సుచిరిత దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రఘునందన్ రెడ్డి, స్వామి ఆరాల వెంకన్న స్వామి శేషరాజుపల్లి వీరస్వామి, చింతల యాదయ్య, స్వామి రావిరాల మల్లయ్య స్వామి, దయాకర్‌స్వామి, సంజీవరెడ్డి, స్వామి గోపిశెట్టి గిరి స్వామి, జగదీశ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల కమిషన్ పకడ్బంధీ చర్యలు



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

ఎన్నికల కమిషన్ తీసుకున్న పకడ్బందీ చర్యల వల్ల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన శాసన సభ సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా.బొమ్మరబోయిన కేశవులు తెలిపారు. శుక్రవారం నల్గొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్న రని చెప్పారు. రాష్ట్రంలో 70.66శాతం పోలింగ్ జరిగిందని, నల్గొండ జిల్లాలో 85.43 పోలింగ్ శాతం జరిగిందని తెలిపారు. తెలంగాణ చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఉప కమిషనర్లు, అధికారులు, సిబ్బంది, ఎన్నికల అధికారులతో పాటు, వివిధ శాఖల అధికారులు, జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది సమిష్టిగా కృషి చేసి ఎన్నికలలో ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ చర్యలతో విజయవంతం చేశారని చెప్పారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్, సిబ్బంది, ఆర్ ఓ లు తీసుకున్న చర్యలు, ఎప్పుడికప్పుడు సమీక్షలు, సమావేశాలతో పర్యవేక్షణలో స్వేచ్ఛగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించు కున్నరని తెలిపారు. పోలీస్ శాఖ, ఎస్పీ, డీఎస్పీ, సీఐ, ఇతర సిబ్బంది కృషితో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు తీసుకు న్నందుకు అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైనదని, సాధ్య మైనందుకు ఓటును వినియోగించుకోవాలని చెప్పారు. ఈ సారి వినియోగించుకోలేఖ పాయినవరు తరువాత వచ్చే అన్ని ఎన్నికలలో ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎన్నికలలో పాలుపంచుకున్న ప్రతి అధికారికి, సిబ్బందికి, ఓటర్లకు ఎన్నికల వాచ్ కమిటీ, సమాచార హక్కు పరిరక్షణ సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీహరి, శ్రీనివాసరావు, సింగారపు మల్లయ్య, నన్నూరు లింగారెడ్డి ,కట్ట శ్రీనివాస్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ములకపాడు గ్రామంలో నిర్వహించిన ఈ ర్యాలీని ఉద్దేశించి డా.పుల్లారెడ్డి మాట్లాడుతూ .. అసమానతలను అంతం చేద్దాం, ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలిద్దాం, లెట్ కమ్యూనిటీ లీడ్ అనే నినాదంతో ముందుకు సాగుతూ హెచ్.ఐ.వీ రోగిని ఆదరిద్దాం, హెచ్ఐవీను తరిమికొడతాం, సురక్షిత శృంగారం .. జీవితం బంగారం తదితర స్లోగాన్స్ ఇచ్చారు. ఈ ర్యాలీలో పీహెచ్‌సీ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఏపికి కృష్ణ రివర్‌బోర్డు కీలక ఆదేశాలు



**నాగార్జునసాగర్, డిసెంబర్ 01,ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రైట్ కెనాల్కి తక్షణమే నీటి విడుదల ఆపివేయాలని కృష్ణ రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ ఆదేశాలు జారీచేశారు. నాగార్జునసాగర్ నుంచి ఏపికి 15 టిఎంసిల నీటిని విడుదలకు ఒప్పందం ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ముందు అడగకుండా ఎలా నీటిని విడుదల చేస్తారని కెఆర్ఎంబి ప్రశ్నించారు. అక్టోబర్ 10 నుండి 20 వరకు ఐదు టిఎంసిలు, జనవరి 8 నుండి 18 వరకు టిఎంసిలు ఏప్రిల్ 8 నుండి 24 వరకు ఐదు టిఎంసిలు వాడుకునే విధంగా ఇరురాష్ట్రాలు ఒప్పందం చేసుకున్నాయి.ఏపి ప్రభుత్వానికి కృష్ణా నది యాజమాన్యబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకుఏపి జలవనరుల శాఖ రుతు పవనాలు ప్రారంభమయ్యేవరకు త్రాగునీటి అవసరాలకోసం మిగిలిన నీటిని వినియోగించుకోవాల్సి ఉంటుందని, కానీ ఎక్కువ జలాలను పరిమితికి వాడుకుంటోందని కెఆర్ఎంబి తెలిపింది. ఈ నేపథ్యంలో కాల్వల ద్వారా నీటి విడుదల ఆపాలని ఏపి ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## చుక్కలనంటిన ఉల్లి ధర

### తగ్గిన దిగుబడితో పెరిగిన ధర

**నడిగూడెం, డిసెంబర్ 1 ప్రభాతవార్త**

ఒకవైపు నిత్యావసర వస్తువులు, మరో వైపు కూరగాయల ధరలు నింగినంటడంతో ప్రజలపై భారం పడింది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు కూడా సామాన్యులకు అందుబాటులో లేవు. వారి జీవనం భారమైంది. పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఉల్లిగడ్డల ధరలు కూడా నింగినంటడంతో ఇబ్బందులు తప్పడం లేదు. సామాన్యులకు మరింత ఇబ్బందిగా మారింది. ఈ ఏడాది ఆశించిన వర్షాలు కురవకపోవడంతో ఉల్లి సాగు ఆశించిన ఎకరాల్లో చేయలేదు. దీంతో దిగుబడి తగ్గి ధర పెరిగింది. అక్టోబర్ మాసంలో కెజి ఉల్లి ధర రూ. 15 పలకగా ప్రస్తుతం రూ. 50 నుండి రూ. 60లకు చేరుకుంది. ఉల్లి సాగు తగ్గడంతో పక్క రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మహారాష్ట్ర నుండి దిగుమతి అవుతుండడంతో ఉల్లి ధరలకు రెక్కలొచ్చాయి. వంటకాలు ఉల్లి లేకుండా చేయరు. ఈ క్రమంలో ధరలు పెరగడంతో ఉల్లి వాడకం కూడా తగ్గిస్తున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు మహారాష్ట్ర నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం కెజి ఉల్లి రూ. 50 - 60 ధర పలకడంతో పాలుపోని స్థితిలో ప్రజలు ఉన్నారు. కిరాణ దుకాణాల్లో కూడా అధిక ధరలకు ఉల్లి అమ్ముతున్నారు. మార్కెట్‌లో అదే పరిస్థితి నెలకొంది. ఉల్లి సాగు విస్తీర్ణం పెరిగి ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తే తప్ప ఉల్లి ధరలు తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే ధరలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు.

# మూడవ జాతీయ న్యాయ సదస్సు కరపత్రం విడుదల

భువనగిరి ప్రభాతవార్త:

హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ జవహర్ లాల్ నెహ్రూఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియమ్‌లో జరిగే మూడవ జాతీయ న్యాయ సదస్సు కరపత్రాన్ని భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య కోర్టు ఆవరణలో సీనియర్ న్యాయవాదుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులు పెద్ద పెత్తున పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ జాతీయ సదస్సుకు సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిధిగా, తెలంగాణ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ఓబీసీ జాతీయ కమీషన్ చైర్మన్ ఐన జస్టిస్ ఈశ్వరయ్య విశిష్ట అతిధిగా, ఐపీఎస్ అధికారి మోకా సత్తిబాబు, సీనియర్ జర్నలిస్ట్ సతీష్ చంద్ర, కర్ణాటక హైకోర్ట్ సీనియర్ న్యాయవాది ఎస్.బాలకిషన్, తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ కె.సునీల్ గౌడ్, తెలంగాణ బార్ కౌన్సిల్ ఇతర సభ్యులు బి.జయకర్, చెలకాని వెంకట్ యాదవ్, బి.కొండారెడ్డి, జి.జితేందర్ రెడ్డి, ఐఎల్‌పిఏ జాతీయ నాయకులు, పలు రాష్ట్రాల నుండి న్యాయవాదులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కరపత్ర విడుదల కార్యక్రమంలో భువనగిరి బార్ అసోసియేషన్ మాజీ




అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి ఐఎల్‌పిఏ జిల్లా అధ్యక్షులు ఐన న్యాయవాది గోద వెంకటేశ్వర్లు, ఐఎల్‌పిఏ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్.సిద్దిరాములు, ఎం జె శాంసన్, కృష్ణారెడ్డి, శంకర్, సీనియర్ న్యాయవాదులు కల్లూరి రవీందర్ రెడ్డి, జి.బాబురావు, ఎస్.శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో బిఆర్ఎస్ పార్టీ మంచి మెజార్టీతో గెలుస్తుంది

......20నుండి 25 వేల మెజార్టీ సాధించబోతున్నాం
... తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయం
...కెసిఆర్ మూడోసారి సిఎం కాబోతున్నారు
...కెసిఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులే బిఆర్ఎస్‌ను గెలిపించబోతున్నారు.
...శాసన సభ ఎన్నికల్లో ప్రభుత్వం మీద నమ్మకం ఉంచి కారుగుర్తుకు ఓటు వేసినందుకు,కృతజ్ఞతలు
...ఎన్నికల్లో ముందుండి నడిపిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు
..... విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్

దేవరకొండ,1డిసెంబర్,ప్రభాతవార్త:

దేవరకొండలో బిఆర్ఎస్ పార్టీ మంచి మెజార్టీతో గెలుస్తుందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శుక్రవారం ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 20నుండి 25 వేల మెజార్టీ సాధించబోతున్నాంఅని ధీమా వ్యక్తం చేశారు. పనికిమాలిన ఎగ్జిట్ పోల్‌తో సంబంధం లేకుండా కెసిఆర్ మూడోసారి సిఎం కాబోతున్నారన్నారు.తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.కసిఆర్ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులే బిఆర్ఎస్‌ను గెలిపించబోతున్నాయని,శాసన సభ ఎన్నికల్లో ప్రభుత్వం మీద నమ్మకం ఉంచి కారుగుర్తుకు ఓటు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిదంగా ఎన్నికల్లో ముందుండి నడిపిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ

మోటకొండూర్, డిసెంబర్ 01,ప్రభాతవార్త :




మోటకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ మోసెస్‌రాజ్, తమ వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, అంటించుకొనే వ్యాధి అని, ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించలేము కానీ నివారించగలము అని ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది ప్రవళిక, నరసింహా, భాగ్యమ్మ, సుగుణ, గీత, సునత, అంజయ్య, సందీప్, ఆశ కార్యకర్తలు, పద్మ, ప్రమీల, మహాలక్ష్మి, వాని, ఐలమ్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సాగర్‌లో పోటెత్తిన ఓటర్లు

**- 85.79గా నమోదు**

హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 1:

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఓటింగ్‌కు ప్రజలు పోటేత్తారు. నియోజక వర్గంలో గురువారం 85.79 శాతంగా పోలింగ్ నమోదైంది. నియోజక వర్గంలో 299 బూత్లలో 2,33,412 మంది ఓటర్లుకు గాను 2.00.235 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో1.14.752 మంది పురుషులు, 1,18,640 మంది మహిళలు, 20 మంది ట్రాన్స్ జెండర్లకు గాను 99,557 మంది పురుషులు, 1,00,665 మంది మహిళలు, 12 మంది ట్రాన్స్ జెండర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. నియోజకవర్గంలో అత్యధికంగా నిడమనూరు మండలం బంటువారిగూడెంలోని 197వ బూత్‌లో 97.09 శాతం పోలైంది. బంటువారిగూడెం గ్రామంలో మొత్తం 516 మంది ఓటర్లకు గాను 501 మంది తమ ఓటు ను సద్వినియోగం చేసుకొని నియోజకవర్గంలోనే అత్యధిక ఓటింగ్ శాతంగా నమోదైయింది. అత్యతల్పంగా నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని 108వ బూత్‌లో 48.07 శాతం పోలింగ్ అయింది. నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళలు అధికంగా ఓటు హక్కులో పాల్గొన్నారు. 2018తో పోలిస్టే ఈఎన్నికల్లో స్వల్పంగా 0.86 శాతం ఓటింగ్ తగ్గింది. కొంత మేరకు పట్టణ ఓటర్లు ఓటింగ్‌కు రావడానికి నిరాసక్తత చూపడంతో ఓటింగ్ శాతం తగ్గడానికి కారణమైంది.

## ఉద్యోగ విరమణ కార్మికులకు సన్మానం

భూపాలపల్లి, డిసెంబర్01, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గనిలో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న ముల్కల మోహన్ శుక్రవారం పదవి విరమణ చేయగా వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పదవి విరమణ చేసిన మోహన్ దంపతులను ఏఐటియుసి బ్రాంచీ సహాయ కార్యదర్శి ఆసిఫ్‌పాష. జి తిరుపతి, ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి ఆద్వర్యంలో పూలమాల వేసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు యు కుమారస్వామి, సత్తీ, రమేష్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, యాదగిరి, చంద్రయ్య, సమ్మిరెడ్డి, సాంబయ్య, బండారి తిరుపతి, సంపత్ తదితరులు పాల్గొన్నారు..

## వరిగడ్డిని కాల్చొద్దు కంపోస్టు చేయండి

రాయపర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త

రైతన్నలారా మీ విలువైన నేల సంపదను ఇలా గడ్డి కాల్చడం ద్వారా భూమిలోని కణజాలు, లవణాలు ఈ గడ్డిని కాల్చడం ద్వారా పాడైపోతాయని నెల నిస్సారమవుతుందని వాతావరణ ఉద్యమకారులు రావుల భాస్కరరావు రైతన్నలు కోరారు. పంట పొలాలను సందర్శిస్తూ రైతన్నలతో మాట్లాడుతూ కేవలం రెండు మూడు పంటలు ఇలా వరిగడ్డిని కాల్చడం ద్వారా పూర్తిగా నెల నిస్సారమైపోయి పంటలు పండడానికి అనుకూలంగా ఉండకుండా అతి తక్కువ దిగుబడి చీడపీడనం తట్టుకునేటువంటి పంటలు పండకుండా పోతాయని చవిటి నేలలుగా మారుతాయని లవణాలు సాంద్రత ఎక్కువ అవుతుందని, ఖనిజాలు లేని భూమిగా సూక్ష్మ పోషకాలు లేని భూమిగా మారుతుందని ఆయన అన్నారు. నేల కాలుష్యం వాయుకాలుష్యం, భూమి నిస్సారం అవడం జరుగుతుందని భవిష్యత్తులో భూమి పంటలు పండకుండా మారిపోతుందని ఆయన రైతన్నలకు సూచించారు. దీనికి బదులుగా వరిగడ్డికి పొలంలో వెంటనే నీరుపెట్టి వరిగడ్డి కుళ్లిపోయేటట్టుగా చేయాలని తదానంతరం సూపర్ ఫాస్ట్ చల్లడం ద్వారా వేగంగా కుళ్లిపోయి భూమికి జవసత్వాలు వస్తాయని సహజమైన ఎరువులు అందిచినట్లు అవుతుందని రైతన్నలకు సలహా ఇచ్చారు.

## అనాథ పిల్లలకు పరిశుభ్రత కిట్‌ల అందజేత

నార్కట్‌పల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త




ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ నార్కట్‌పల్లి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ఆధ్వర్యంలో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ హెచ్ఐవి బాధిత అనాధ పిల్లల కోసం విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.వైరస్ యొక్క సవాళ్ళను ఎదేర్కొంటున్న యువత జీవితాలను మెరుగుపరచడంలో ఇది కీలకమైన చొరవ అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు పరిశుభ్రతా కిట్లు, పోషకమైన ఆహారం, విద్యా సామాగ్రి, వైద్య సామాగ్రి మరియు రోజువారీ వస్తువుల వంటి ముఖ్యమైన వస్తువులను ఈ పిల్లలకు ఇంటివద్దకే చేర్చడంపై దృష్టి పెట్టామని, సంస్థ నిర్వహకుల సహాయంతో పిల్లలకు మద్దతు ఇవ్వగలిగామని ఇందుకు తమకు గర్వంగా ఉందని వైద్యుల బృందంలోని డాక్టర్లు తెలిపారు.కార్యక్రమంలో డా॥యశోదర షా, డా॥రాధిక మిత్ర, ఇంటర్నులు మరియు పిఆర్ఓ చంద్ర శేఖర్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకోసం కష్టపడిన వారందరికీ కృతజ్ఞతలు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 1 ప్రభాతవార్త

గురువారం జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం కష్టపడిన నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలిపారు నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు మొదలుకొని ఎన్నికలు పూర్తయ్యే వరకు పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేశారని, అందుకు ప్రతీ ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి గౌటె లక్ష్మణ్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:





మండల కేంద్రమైన రాజాపేటలో ఇటీవల మరనించిన దప్పు కళ్యాణి, బైండ్ల సత్తయ్యల కుటుంబాలకు శుక్రవారం గౌటే లక్ష్మణ్ 50 కిలోల చొప్పున బియ్యం సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో పూస రాజు, కనకయ్య, భూపాల్, నదనదమ్మ, ప్రభాకర్, కర్ణకర్, భాస్కర్, అరుణ్, చింటు, బాలు తదితరులు పాల్గొన్నారు. లక్ష్మణ్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.

## బారులు తీరిన మందుబాబులు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,డిసెంబర్1,ప్రభాతవార్త

గత వైన్స్‌టెండర్లు ముగియడం, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి రావడంతో ఎన్నికల నేపథ్యంలో వైన్స్‌లు మూతపడ్డాయి. అయితే ఇటీవల జరిగిన వైన్స్‌టెండర్‌లో కొత్తగా వైన్‌షాపులు దక్కించుకున్న యాజ మానులు శుక్రవారం షాప్‌లను ఓపెన్ చేయడంతో మందు బాబులు ఒక్కసారిగా ఎగ బడ్డారు. మున్సిపాలిటి పరిధిలోని స్థానిక గాంధీపార్కు ఎదురుగా గోదావరి వైన్స్ వద్ద మందుబాబులు బారులు తీరారు. దీంతో రోడ్ రద్దీగా మార డంతో ట్రాఫిక్ అంతరాయం కలిగి వాహన దారులు ఇబ్బందులు పడ్డారు.

# న్యాయవాదుల సహకారంతో సమర్ధవంతమైన తీర్పులు

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 1 ప్రభాతవార్త**

న్యాయవాదుల సహకారంతోనే కేసులలో సమర్ధవంతమైన తీర్పులు న్యాయపీఠం ఇవ్వడం జరుగుతుందని రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి అమరావతి అన్నారు. సూర్యాపేటజిల్లా కోర్టులో 1వ అదనపు న్యాయమూర్తిగా కొనసాగుతూ హుజూర్‌నగర్‌కోర్టులో శుక్రవారం 2వ అదనపు జిల్లా కోర్టు న్యాయమూ ర్తిగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాగత, సత్కార కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా న్యాయమూర్తిగా తన విధులను సక్రమంగా నిర్వర్తించడానికి న్యాయవాదుల అన్ని రకాల సహాయసహకారాలు అవసరం అన్నారు. కేసులు సత్వర పరిష్కారానికి కక్షిదారుల మద్య రాజీ కుదిర్చి సహకరిస్తే పెండింగ్ కేసులు ఎన్నో పరిష్కార మవుతాయన్నారు. హుజూర్ నగర్‌బార్ అసోసియేషన్‌కు తనతోపాటు సీనియర్, జూనియర్ సివిల్ న్యాయమూర్తుల సహకారం ఎల్లపుడు ఉంటుందని తెలిపారు. లోక్ అదాలత్‌లను వినియోగించుకొనేలా కక్షిదారులను చైతన్య పరచాలన్నారు. ఈ సందర్భంగా ఆమెను శాలువా, పూలబొకేలతో హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శు లు సాముల



రాంరెడ్డి, ఏజివో ఉప్పల గోపాలకృష్ణమూర్తి, బొబ్బా కోటిరెడ్డి, కాల్వ శ్రీనివాసరావు, న్యాయవాదులు నారపురాజు శ్రీనివాసరావు, నట్టె సత్యనారాయణ, అంబటి శ్రీనివాసరెడ్డి, చెనగాని యాదగిరి, చల్లా కృష్ణయ్య, కుక్కడపు బాలకృష్ణ, ధూళిపాల శ్రీనివాసరావు, నాగేష్‌రాథోడ్, కమతం నాగార్జున, రామలక్ష్మారెడ్డి, కొట్టు సురేష్, శంకర్‌నాయక్, పాలేటి శ్రీనివాస రావు ,శ్రీనునాయక్, రామినేని వెంకటేష్, లతీఫ్, ఎంఎస్. రాఘవరావు, జుట్టుకొండ సత ్యనారాయణ, రేణుకా దేవి, చక్రాల వెంకటేశ్వర్లు, గొల్లగోపు నవీన్, గొట్టె ప్రశాంత్, సుంకరి ప్రదీప్తి, కోల రమాదేవి, మంత్రిప్రగడ దీపిక, నట్టె ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సొంటే పీర్ దర్గా గంధం ఊరేగింపు

**భువనగిరి ప్రభాతవార్త:**

పట్టణంలోని దర్గా హజరత్ సయ్యద్ సా సొంటె రహమతుల్లా అలయి దర్గా గంధం ఊరేగింపు భక్తి శ్రద్ధలతో లో నాతె షరీఫ్ పఠిస్తూ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం దర్గాపై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక దువా చేయడం జరిగింది. ఈ సందర్భంగా దర్గా ముతవల్లి ఇబ్రహీం బియాబాని మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా సొంటే పీర్ దర్గా గంధం ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే సొంటే పీర్ బాబా ఆశీస్సులు భువనగిరి పట్టణ ప్రజలపై ఉండాలని కోరారు. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ ఆఫీషియల్ కమిటీ మెంబర్ ఇంతియాజ్ మాట్లాడుతూ.. ఉర్సు ఉత్సవాలలో భాగంగా సొంటే పీర్ దర్గా గంధం ఎంతో భక్తి శ్రద్ధలతో కుల మతాలకు అతీతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. భువనగిరి పట్టణంలో ఉర్సు ఉత్సవాలు మొదలైన నాటి నుండి భువనగిరి పట్టణ



పోలీసులు తమ సహకారాలు అందించారని పోలీసు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్ మేమన్ సయ్యద్, అయ్యూబ్, తాహేర్ నజీర్, షోయబుర్ర హేమాన్, యూనుష్ భాయ్, అబ్రార్, ఎండీ. ఇస్తియాక్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి పక్కనే ఇటుక బట్టీలు..

**- ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు, భక్తులు, ప్రజలు**

**- అనుమతులు ఉన్నాయా..?**

**హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 1 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్-మిర్యాలగూడకు వెళ్లే రహదారిలో గోపాలపురం గ్రామంలో పలు ఇటుక బట్టీలు రహదారికి అనుకొని నిర్వహిస్తుండటం వల్ల ఇటుక బట్టీలదుమ్ము, ధూళిలతో రోడ్డుపై వెళ్లే ప్రయాణీకులు, సమీప ప్రజలు, ఆంజనేయ స్వామి దేవాలయానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా 4కుపైగా



ఇటుక బట్టీలను ఏర్పాటు చేసి కొంతమంది చేస్తున్న ఇటుకల వ్యాపారం వల్ల యజమానులు లక్షలు ఆర్జిస్తుంటే ఈ బట్టీల నుంచి వచ్చే దుమ్ము, ధూళితోపాటు బట్టీల వేడిగాలులకు సమీప గృహస్థులు, సమీపంలోనే ఉన్న ప్రసిద్దిగాంచిన ఆంజనేయస్వామి దేవాలయాని కి వచ్చే వేలాది మంది భక్తులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. నివాసాలకు, ఊరికి ప్రధాన రహదారికి దూరంగా ఉండాల్సిన ఇటుకబట్టీలు అందుకు విరుద్ధంగా ఇష్టం వచ్చిన రీతిలో గోపాలపురం గ్రామంలో నిర్వహించడం పట్ల అనేకమంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ ఇటుకబట్టీలకు సంబంధి త అధికారులు అనుమతులు ఇచ్చారా.. ఒకవేళ అనుమతులు ఇస్తే నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఈ ఇటుక బట్టీలను ఏ ర్పాటుచేసి ఎలా కొనసాగి స్తున్నారని పలువురు ప్రశ్నిస్తు న్నారు. ఇటుకబట్టీల వల్ల సమీపంలోని వ్యవసాయదారుల పంట పొలాలు కూడా దెబ్బతింటున్నాయ ని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ విషయంలో స్పందించి ఇటుక బట్టీలను తొలగించి తమ ఇబ్బందులు తొలగించాలని పలువురు కో రుతున్నారు.

## బేగంపేటలో జెల్ల పరమేష్ యువసేన సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**

ఇటీవల రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో మరణించిన కాసుల నీలమ్మ, బిచ్చాల లక్ష్మయ్య కుటుంబాలకు శుక్రవారం జెల్ల పరమేష్ యువసేన తరపున రూ. 5వేలు విలువ చేసే నిత్యావసర సరుకులు అందజేశారు. అలాగే నిరుపేద కుటుంబాలకు చెందిన చెడదీపు సుశీల, పక్కీరు బాలయ్య కుటుంబాలకు రూ. 2వేలు విలువ చేసే నిత్యవసర సరుకులు అందజేసారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు ప్రసాద్, నగేష్, సందీప్, కమలాకర్, నాగరాజు, యూసుఫ్, ప్రభాకర్, ముత్యాలు, కళ్యాణ్ మనోహర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. జెల్ల పరమేష్ యువసేనకు ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.



## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 1 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 2న శనివారం ఉదయం 11 గంటలకు ఎంపిపి లకుమళ్ల జ్యోతి భిక్షం అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎండివో బి. శంకరయ్య శుక్రవారం తెలిపారు. ఎంపిటిసిలు, కో ఆప్షన్‌సభ్యులు, సర్పంచులు సకాలంలో హాజరుకావాలని ఆయా శాఖల అధికారులు పూర్తి ప్రగతి నివేదికలతో పాల్గొనాలని కోరారు.

## దుర్గా సన్నిధిన ఘనంగా కార్తీక దీపోత్సవం

**మేళ్ళచెరువు డిసెంబర్ 1 ప్రభాతవార్త**

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శు క్రవారం కార్తీక మాసోత్స వాల కార్య క్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వం, ఆకాశదీపోత్స వం, దీపా రాధనలు, సహస్ర నామ కుంకుమార్చనలు, అభిషేకములు, గుడ ి సేవలు, విశేష కార్తీకదామోదర అర్చనలు ఘనంగా జరిగాయి. స్థానికంగా ఉన్న అన్ని దేవాలయాల్లో కార్తీక మాసో త్స వాలు, ఆకాశదీపోత్స వములు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, సుధాకరశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అధికారం కాంగ్రెస్ దే

**కోదాడ రూరల్, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధిస్తుందని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని కోదాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమల పద్మావతి రెడ్డి తెలిపారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గురువారం జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలో విజయం సాధిస్తుందని అన్నారు. కోదాడలో జరిగిన ఎన్నికలలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు వంగవీటి రామారావు, బజ్జూరు వెంకటరెడ్డి, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాలవరం గ్రామం నుంచి వ్యక్తి అదృశ్యం

**అనంతగిరి ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పాలవరం గ్రామానికి చెందిన మట్టపల్లి బాబు అనే వ్యక్తి అదృశ్యమైనట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం వారి కుమారుడు మట్టపల్లి కిరణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత పది రోజుల క్రితం వారి తండ్రి ఇంటి వద్ద నుంచి వెళ్లి మరలా తిరిగి రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల గ్రామాలలో పలుచోట్ల వెతికినప్పటికీ ఎక్కడా కనపించలేదని తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 9652049210, 7659061904 ఫోన్ నెంబర్లకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## లారీ డ్రైవర్స్ ఆర్థిక చేయూత

**చిట్యాల రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ మందుగుల యాదయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో ఆయన వైద్య చికిత్స నిమిత్తం ఆ గ్రామంలోని లారీ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటి లారీ డ్రైవర్స్ 35 మంది కలిసి తలా కొంత పోగుచేసి రూ. 38వేలు నగదును శుక్రవారం ఆయనకు ఆర్థిక సాయంగా యూనియన్ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ లారీడ్రైవర్స్ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏపి పోలీసులు, ఇరిగేషన్ అధికారులపై నాగార్జునసాగర్‌లో కేసు

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ డ్యామ్ వివాదంపై ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోలీస్, ఇరిగేషన్ అధికారులపై కేసులు నమోదయ్యాయి. తెలంగాణ చెందిన అధికారుల ఫిర్యాదు మేరకు ఈ కేఉలు నమోదు చేశారు.

**నల్లగొండ:** నాగార్జునసాగర్ డ్యామ్ వివాదంపై ఆంధ్ర ప్రదేశ్‌పోలీసులపై నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం నాడు కేసు నమోదైంది. నాగార్జునసాగర్ డ్యామ్ పై సిసి కెమెరాలు ధ్వంసం చేశారని పిర్యాదు చేశారు. ఈఫిర్యాదు మేరకు నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మరోవైపు ఆంధ్ర ప్రదేశ్ ఇరిగేషన్ అధికారులపై కూడా నాగార్జునసాగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. అనుమతి లేకుండా నాగార్జునసాగర్ డ్యామ్ పైకి వచ్చారని తెలంగాణ అధికారులు నాగార్జునసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేశారు. ఈనెల 29వ తేదిన రాత్రి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పోలీసులు నాగార్జునసాగర్ డ్యామ్ పైకి వచ్చి 13వగేట్‌నుండి బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ విషయమై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. డ్యామ్‌పై బారికేడ్లు ఏర్పాటుచేసి 13వగేట్ నుండి ఆంధ్రప్రదేశ్ పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మిర్యాలగూడ డిఎస్‌పి డ్యామ్ వద్దకు వెళ్ళి ఏపి పోలీసులతో మాట్లాడారు. కానీ ఏపిపోలీసులు వెనక్కి వెళ్ళేందుకు అంగీకరించలేదు. డ్యామ్‌పై ఏర్పాటుచేసిన సిసి కెమెరాలను కూడా ధ్వంసం చేశారు. నాగార్జునసాగర్ డ్యామ్ నుండి కుడి కాల్వకు నీటిని విడుదల చేశారు.





## రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే నకిరేకల్‌లో బలమైన శక్తిగా కాంగ్రెస్‌పార్టీ

### మాజీ ఎమ్మెల్యే,కా ంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం



**నకిరేకల్, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ బలమైన శక్తిగా ఎదిగేలా ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం నకిరేకల్‌లోని వీరేశం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గం 86.67% శాతం పోలింగ్ పాల్గొన్న ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఓటువేసిన ఓటర్లకు, కొత్తగా ఓటు వినియోగించిన యువతకు కృతజ్ఞతలు తెలిపారు. గత రెండుమాసాలుగా తిన్నా, తిన్నకున్న కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కష్టపడిన ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తాను మీ కింద మీ కోసం ఒక్క పని మనిషి లగా పనిచేస్తానని, ఈ నియెజకవర్గంలో కాంగ్రెస్ బలమైన శక్తిగా ఎదిగేలా ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని వీరేశం పేర్కొన్నారు. ఈఎన్నికలు అసత్యానికి సత్యానికి జరిగిన ఎన్నికలన్నారు. అరాఛకానికి సహనంకి మధ్య జరిగిన ఎన్నికలని, ఏ గ్రామానికి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తన నోటికి వచ్చినట్లు మాట్లాడిన మా నాయకులు చాలా ఓపికతో వ్యవహరించారన్నారు. ఎన్నికలలో ఎవరైనా పోటి చేయవచ్చు వారి పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లను అభ్యర్థించాలి కానీ ఇక్కడ నాయకులను, తిట్టడం అతని ఎజెండా పెట్టుకున్నాడు ఈ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అని విమర్శించారు. నకిరేకల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందో చర్చ లేదు, అమ్ముడు పోయిన వ్యక్తి ఎమి చేశాడో తెలియదన్నారు. ఈ నియెజకవర్గంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారన్నారు. పోలింగ్ జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ స్టిక్కర్లు లను బెంచీలను అతికించారు, రామన్నపేట మండలం భోగారం గ్రామంలో మా కార్యకర్తల మీద దాడి చేశారని విమర్శించారు. నల్గొండలో ఒక చానల్ సంబంధించిన వ్యక్తి తనపైన అనేక ఆరోపణలు చేశారు, ప్రాతికేయులు అంటే ప్రజలకు పరిపాలనకు సమన్వయ ఉంటారు కానీ రాజకీయ నాయకులకు తోట్టుగా వ్యవహారించ వద్దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, డిసెంబర్ 9 నాడు సోనియా గాంధీ గారి జన్మదినం సందర్భంగా తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని వీరేశం వెల్లడించారు. తాము నల్గొండ జిల్లాలో 12 సీట్లు గెలువబోతున్నామని, కాంగ్రెస్ పార్టీ కండువాను మోసిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలిపారు. బాధపడిన ప్రతి నాయకులకు, కార్యకర్తలను కంటి రెప్పలా కాపాడుకుంటామన్నరు. ఈ నియోజకవర్గంలో గంజాయి సృష్టికర్త బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కుటుంబమని, ఈ నియెజకవర్గంలో పేకాట క్లబ్ ని నిర్వహించడానికి కారణం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఒక్క వ్యాపారవేత్తను కూడ ఇబ్బందులు పెట్టిన నేను రాజకీయాల్ల నుండి తప్పుకుంటానన్నారు. రానున్న ఈ 5 సంవత్సరాలో మన నియోజకవర్గంని అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో మెంబర్ చామల శ్రీనివాస్, నకిరేకల్ యం.పి.పి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, కట్టంగూర్ మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, పెద్ది సుక్కయ్యగౌడ్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, యంపిటిసిలు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి డిసెంబర్ 1 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామినిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజాకార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహామూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో లక్షతులసి దళార్చన





**చిట్యాల రూరల్, ప్రభాతవార్త:**

శ్రీరామచంద్ర ప్రభువు తిరునక్షత్రం స్వామివారి జన్మదినాన్ని పురస్కరించుకొని కార్తీక మాస బహుళ పునర్వసు నక్షత్రం సందర్భంగా చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో లక్షతులసి దళార్చనపూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు పాండురంగాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివార్లను ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పూలమాలతో అలంకరించి లక్షతులసి దళార్చన కార్యక్రమాన్ని వేద మంత్రాల మధ్య రామనామస్మరణతో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు లక్షతులసి దళార్చనకార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు రాపోలు యాదగిరి, ముషంరామస్వామి, పిల్లలమర్రి లక్ష్మయ్య, చెరుపల్లి గోవర్ధన్, గుర్రం బిక్షం, ముషం శ్రీనివాస్, పులిపాటి శ్రీనివాస్, ఆనందం వరదయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్‌రూంలో ఈవిఎంలు

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ**

తిప్పర్తి మండలం అనిశెట్టి ధుప్పల పల్లి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాం లో నల్గొండ, దేవరకొండ, నాగార్జున సాగర్, మును గోడ్, నకిరేకల్, మిర్యాలగూడ నియోజకవర్గాల నుండి వచ్చిన ఈ.వి.యం.లు భద్రపరచి స్ట్రాంగ్ రూములను సీల్‌చేశారు. పరిశీలించిన సాధారణ ఎన్నికల పరిశీలకులు, ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్.వి.కర్ణన్, పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్లు.




## ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ విధినిర్వహణలో జాగ్రత్తలు పాటించాలి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ అండ్ టెక్నిషియన్స్ తమ విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని యూనియన్ బలోపేతానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని దుమ్ముగూడెం మండల తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రీషియన్ టెక్నిషియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు పిలుపునిచ్చారు. ఆ సంఘం సమావేశం ములకపాడు గ్రామంలో ప్రభాకర్ ఎలక్ట్రీషియన్ షాపు వద్ద శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రాయపూడి సూరిబాబు మాట్లాడుతూ .. కార్మికులందరూ లేబర్ కార్డ్ కలిగి ఉండాలని అందరూ కలిసి కట్టుగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని, ప్రతి నెల యూనియన్ సభ్యత్వ రుసుమును చెల్లించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి ముక్కెర రాంబాబు, నెట్టా అబ్బులు, ముక్కెర పృద్వీ, పూనెం ప్రభాకర్, వందవాసు ప్రవీణ్, గోపి రామకృష్ణ, ఆకుల సతీష్, కరుణాకర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

